**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
బుధవారం 04 సెప్టెంబర్ 2024
పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం





- ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు....చనిపోయిన వారికి 5 లక్షల నష్టపరిహారం
- పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ...కుటుంబానికి పది వేల చొప్పున తక్షణ సహాయం...
- ఆకేరు వాగులో పంటనష్టం అయిన వారికి ఎకరానికి పదివేల చొప్పున ఆర్థిక సహాయం..
- పశు నష్టం, పంట నష్టం ఇతర వాణిజ్య పంటల నష్టం పై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తాం..
- ఆకేరు వాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు,సర్టిఫికెట్లు తడిచిపోయినందున ఒకే ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశాలు....

- భారీ వర్షాల,వరదల నేపథ్యంలో జిల్లా లో పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.
- జిల్లా అధికారులతో సమీక్ష..సమావేశం.
- సీతారం తండ ముంపు గ్రామాన్ని సందర్శించి...బాధితులకు మనోధైర్యాన్ని నింపిన ముఖ్యమంత్రి..
- మరిపెడ - పురుషోత్తమాయ గూడెం జాతీయ రహదారి వరదల కారణంగా కొట్టుకుపోయిన రోడ్లను పరిశీలించిన ముఖ్యమంత్రి..

8

## మానవత్వం చాటుకున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు

**వరద బాధితుల సహాయార్థం భారీగా రూ.130 కోట్ల విరాళం**

**సహాయనిధిలో జమచేసిన పత్రాలు ముఖ్యమంత్రికి అందజేత**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి): భారీ వర్షాలు, వరదల కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదు కోవడంలో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులంతా ఉదారత చాటుకున్నారు. వరద బాధితుల కోసం ఉద్యోగులంతా కలిసి తమ ఒకరోజు మూల వేతనం రూ.130 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నాయకులు మంగళవారం ఉదయం మహబూబాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు సంతకాలతో కూడిన అంగీకార పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల ందరినీ అభినందించారు. "వరద బాధితుల కోసం తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు మూలవేతనాన్ని అందించడం వారి మానవత్వానికి ఒక ప్రతీక అని మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను అని తెలియజేశారు.త్వరలోనే మీ ఉద్యోగ జేఏసీలతో సచివాలయంలో ప్రత్యేకంగా సమావేశమవుతాను" అని సీఎం తెలిపారు.తెలంగాణ ప్రజలు విపత్తులో



ఉన్న సమయంలో ఉద్యోగులంతా కలిసి సీఎం సహాయ నిధికి రూ.130 కోట్లు విరాళం ఇవ్వడం గొప్ప విషయమని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఉద్యోగులు అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జేఏసీ అద్యక్షుడు మారం జగదీశ్వర్ రావు,కార్యదర్శి ఎనిక శ్రీనివాసులు, ముజీబ్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీను, రోహిత్, రంజిత్, సుభద్ర,ఉష తదితరులు పాల్గొన్నారు



## అధ్వానంగా ఆత్మకూరు బస్టాండ్.....

- చిరుజల్లుకే బురదమయం ...
- పని చేయని బోరింగు.. స్వీపర్లేరి....
- పనిచేయని మరుగుదొడ్లు ...
- కనీస వసతులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ...

# వర్షాల ప్రభావం.. అంటువ్యాధుల ముప్పు?

**- వర్షాల అనంతరం విజృంభించే అవకాశం**

**- వ్యక్తిగత పరిశుభ్రత తప్పదంటున్న వైద్య నిపుణులు**

**- మూడు వారాలపాటు జాగ్రత్తలు తప్పనిసరి అని సూచన**

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి) :జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్నాయి. వర్షాలు వరదలు తగ్గుముఖం పట్టిన వారం తర్వాత నుంచి అంటువ్యాధులు విజృభించే అవకాశాలు ఉంటాయ ని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంటు వ్యాధులతో పాటు సీజనల్ గా వచ్చే వ్యాధులు కూడా ప్రబలే అవకాశం ఉందం టున్నారు. ప్రస్తుతం డెంగీ, చికెన్ గున్యా, మలేరియా జ్వరాలు హడల ెత్తిస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా గడిచిన నెల రోజుల్లో వందల సంఖ్యలో డెంగీ కేసులు నమోదవడం గమనార్హం. వర్షాలు వరదల కారణంగా త్రాగునీరు, ఆహారం కలుషితం అవుతాయని దాంతో కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారు. వీటితో పాటు జీర్ణాశయ సంబంధం వ్యాధులు భారీగా వచ్చే అవకాశం ఉంటుందని ఇవి వైరస్ వల్ల వ్యాపిస్తాయని అంటున్నారు. కలుషితమైన నీరు, ఆహారం, బ్యాక్టీరియా పరాన్న జీవులతో కలిసి వస్తుందని ఇది అంటువ్యాధి అని హెచ్చరించారు. వాంతులు, జ్వరం, వొళ్ళు నొప్పులు, తలనొప్పి, ఆకలి లేకపోవడం లాంటి లక్షణాలు ఉంటాయి. అలాగే వాతావరణ మార్పుల కారణంగా విష జ్వరాలు ఎక్కువగా సోకే ప్రమాదం ఉంటుంది. జలుబు, న్యుమోనియా, ఫ్లూ లాంటివి వ్యాపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వీటితోపాటు దోమల కారణంగా డెంగీ, మలేరియా, చికెన్ గున్యా విజృంభించవచ్చని అంటున్నారు.






అలాగే ఎలుకల మలమూత్రాల కారణంగా లెప్టోస్పైరోసిస్ వచ్చే అవకాశం ఉంటుందని దాంతో కామెర్లు, కిడ్నీ వ్యాధులు, తీవ్రమైన జ్వరం లాంటివి వస్తాయని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారికి కాలివేళ్ల మధ్యలో ఫంగస్ ఇతర చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు. నెలరోజుల పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. దాంతోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా ముఖ్యమంటున్నారు. ఇంటి చుట్టూ నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే టైఫాయిడ్, డయేరియా వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

Doctor voiceబయటి ఆహార పదార్థాలు తినవద్దు:ప్రజలు కొద్ది రోజులపాటు బయట ఆహార పదార్థాలను తినకపోవడమే ఉత్తమం. మీరు తినే ఆహారం ఎక్కువగా కలుషితమయ్యే అవకాశం ఉంది. రోజూ కాచివడబోసిన నీటిని, తాజా ఆహారాన్ని తీసుకోవాలి. సొంత వైద్యం వద్దు, వైరల్ ఫీవర్లకు యాంటీబయాటిక్స్ పనిచేయవు. వైద్యుల సలహా మేరకు అవసరమైతేనే రక్త పరీక్షలు చేయించుకోవాలి. ఒంటి, తలనొప్పులకు నొప్పి నివారణ మందులు అస్సలు వాడవద్దు. వాటి వల్ల శరీరంలో ప్లేట్లెట్లు పడిపోయే ప్రమాదం ఉంది. ప్రజలంతా వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. విధిగా మాస్క్ ను ధరించాలి. ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం 90శాతం వంకు ఉండదు. సాధారణ చికిత్స తోనే సరిపోతుంది.

డా. పోతు మహేష్,అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ ఆయుర్వేద మెడికల్ కళాశాల, వరంగల్.

# తెలంగాణ బి సి మరియు ఓ సి ఉద్యోగుల చలో విద్యుత్ సౌధ వాల్ పోస్టర్ ఆవిష్కరణలి



జనగామ జిల్లా సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి ):- జనగా మజి ల్లాకేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో రేపు హైదరాబాద్ విధ్యుత్ సౌధ నందు తెలంగాణ విధ్యుత్ బి సి మరియు ఓ సి ఉద్యోగులు తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు సుప్రీం కోర్ట్ మరియు హై కోర్ట్ ఉత్తర్వులను అమలు చేయకుండా అక్రమ్ పదోన్నతులు కల్పిస్తూ బి సి మరియు ఓ సి ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న యాజమాన్యల మొండి వైఖరికి నిరసనగా రేపు మహా ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది జనగామ జిల్లా లోని ప్రతి బి సి మరియు ఓ సి ఉద్యోగి తప్పకుండా ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మన ఐక్యతను యాజమాన్యలకు తెలియచేయాలనీ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బి సి అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు ఉల్లెంగుల రాజేష్ ఓ సి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ రెడ్డి శ్రీకాంత్ మరియు టెక్నికల్ ఏ ఈ శ్రీవాని సబ్ ఇంజనీర్ భార్గవి వెంకటేష్ సీనియర్ నాయకులు జంపాల శ్రీనివాస్ వీరాంజనేయులు లక్ష్మయ్య దేవరాజు సునిల్ రెడ్డి జయపాల్ రెడ్డి సునిల్ ప్రశాంత్ నరోత్తమ్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..

# వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది





**- పునరావాస కేంద్రాలను పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి) :పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులు కేంద్రం విడిచి వెళ్ళకూడదని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న ప్రస్తుత నేపధ్యంలో పోతన రోడ్ లోగల మార్వాడి మందిర్ తో పాటు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం పొందుతున్న ముంపు బాదితులను కలెక్టర్ మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించి వారితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి, వరద నీరు తగ్గే వరకు ఈ కేంద్రాల్లో ఉండాలని కోరారు. అధికారులు కల్పించిన సౌకర్యాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకొని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపద్యంలో ఇళ్లలోకి నీరు చేరిన ఎన్ టి ఆర్ నగర్, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ సంతోష్ మాతా కాలనీ వాసులకు పోతన రోడ్ లోగల రాందేవ్ సచ్ దేవ్ మార్వాడి మందిర్ లో ఆశ్రయం కల్పించామని,డి కే నగర్, ఎన్ ఎన్ నగర్ కు చెందిన ముంపు భాదితులు కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆశ్రయం ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి రెవెన్యూ శాఖ పర్యవేక్షణలో బల్దియా ఆధ్వర్యంలో మంచి నీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం అందజేయడంతో పాటు దుప్పట్లను అందించామని తెలిపారు. అనారోగ్యం బారిన పడకుండా ఉండటానికి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వాతావరణ శాఖ (ఐఎండి) ముందస్తు సమాచారం మేరకు ఈ నెల 5వ తేదీన మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసిన నేపద్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని, పరిస్థితులు చక్కబడే వరకు ప్రజలు పునరావాస కేంద్రాలు విడిచి వెళ్లకూడదని కోరారు. ప్రభుత్వ ఆదేశాల (ఉత్తర్వుల) మేరకు తమ స్వంత గృహాలకు వెళ్ళే క్రమంలో బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, తహసీల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్త



**:-అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్**

కాళేశ్వరం సెప్టెంబర్03(ప్రజాజ్యోతి) : నది పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ అన్నారు. మంగళవారం మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరం ఘాటు వద్ద నది ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. సందర్భంగా అరిచిన ఎస్పి మాట్లాడుతూ ఘాటు వద్ద ఉన్న దుకాణదారులు, నది పరివాహక ప్రాంత ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జాలర్లు భక్తులు నదిలో కి వెళ్లకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు నది ప్రవాహం ఉధృతంగా ఉందని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అడిషనల్ ఎస్పీ వెంట కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచంద్రరావు, కాలేశ్వరం ఎస్సై చక్రపాణి తో పాటు పలువురు పోలీసులు ఉన్నారు.

## అంగన్వాడి సెంటర్లో జాతీయ పోషణ మహోత్సవాలు



టేకుమట్ల సెప్టెంబర్ 03 ప్రజాజ్యోతి న్యూస్ : మండ లంలోని అంకుశాపుర్ గ్రామంలోని అంగన్వాడిసెంటర్లో జాతీయపోషణ మహోత్సవాల కార్యక్రమాలను అంగన్వాడీటీచర్ తోటభాగ్యలక్ష్మిఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగాఅం గన్వాడి సూపర్వైజర్ సరోజన హాజరైపలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలోభాగంగా ప్రీస్కూల్ పిల్లలకు కథలపైఅవగాహన మరియుకథలవల్ల కలిగేఎటువంటి మానసికవికాసము ప్రయోజనాలను చక్కగాపిల్లలకు మరియు కార్యక్రమానికిహాజరైన తల్లిదండ్రులకుగ్రామ పెద్దలకు వివరించారు. అంతేకాకుండా పిల్లలకుఅక్షరా భ్యాసం చేపించిపిల్లల్నిరోజు అంగన్వాడిసెంటర్ కి పంపించాలని అంగన్వాడి ప్రయోజనాలను అందరూసక్రమంగా వినియోగించుకోవాలని సరోజనకోరారు. ఈకార్యక్రమానికి స్థానికపంచాయితీ సెక్రటరీ, మాజీవార్డు సభ్యులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిల్లలతల్లి దండ్రులు, అంగన్వాడీ ఆయా పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయం లో పూర్ణాతితో మూగి సిన శ్రావణమాస ఉత్సవాలు



పాలకుర్తి సెప్టెంబర్ 03( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని స్వ యాంబు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో మం గళవారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంతపూజలు విశేషా లంకరణ. శ్రీ సూక్త పూజా లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివార దేవత హెూమములు, పూర్ణాహుతి, మహా అన్నపూజ, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు,సూపర్ డెంట్ వెంకటయ్య,అర్చకులు ,రమేష్ అనిల్ ,నాగరాజు,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### రైతు సంఘం మండల అధ్యక్షుడు రాగం రమేష్



గార్ల, సెప్టెంబర్03(ప్రజాజ్యోతి): ప ంట నష్టపోయిన రైతులను ప్రభు త్వం తక్షణమే ఆదుకోవాలని సిపి ఐ రైతు సంఘ మండల అద్యక్షుడు రాగం రమేష్ డిమాండ్ చేసారు. మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో భారీ వర్షాలకు నీట ము నిగిన పంట పొలాలను మంగళవారం సిపిఐ అనుబంధ రైతు సం ఘం నాయకులు సందర్శించారు. ఈ సం దర్భంగా వారు మాట్లా డు తూ సాగర్ ఎడమ కాల్వ కింద పంట సాగు చేసి నష్టపోయిన రైతు లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 25వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలం లో వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను స్థానిక అధి కారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంగం మండల నాయకులు దు పాటి జనార్దన్,రాగం సత్యనారాయణ,కట్టే బోయిన పిచ్చయ్య, పొన్నం వెంకన్న, సక్క, చేవుకాళ్ళ భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ దొంగల అరెస్ట్

### - రెండు తులాల బంగారు గొలుసు, ఒక పల్సర్ బైక్ స్వాధీనం




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి) : నగరంలోని ఇంతేహజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వరంగల్ చౌరస్తా బీట్ బజార్ ప్రాంతంలో గత నెల జూలై 30వ తేదీన ఇద్దరు యువకులు ఒక వృద్ధురాలి మెడలో బంగారు గొలుసు లాక్కొని పారిపోయిన ఘటన చోటు చేసుకుంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి మంగళవారం మీడియా ఎదుట హాజరు పరిచారు. వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ కేసు వివరాలు తెలిపారు. ప్రధాన నిందితుడు సాలంబిన్ సల్మాన్ అలియాస్ జాబ్రి (19) వృత్తిరీత్యా ఎలక్ట్రీషన్ గా పనిచేసేవాడు. కొంతకాలం క్రితం కాజీపేట దర్గాలో పనిచేశాడు. అక్కడ ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలతో స్నేహం ఏర్పడి గంజాయి మద్యం సిగరెట్లు తాగడం అలవాటు చేసుకుని జులాయిగా తిరిగేవాడు. తర్వాత హైదరాబాదులోని బాలనగర్ లో ఒక ఎలక్ట్రికల్ షాప్ లో పనిచేశాడు. ఆ క్రమంలో అక్కడ అఫ్రోజ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. కొంతకాలానికి తిరిగి కాజీపేటకు వచ్చి ఒక ఎలక్ట్రికల్ షాపులో పనికి కుదిరాడు. దర్గాలో పనిచేస్తున్నప్పుడు తాళ్ల అవినాష్ అలియాస్ లక్కీ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. వీరిద్దరూ కలిసి జులాయిగా తిరుగుతూ మందు, సీగరెట్ తాగేవాళ్ళు. ఎలెక్ట్రికల్ షాప్ లో పనిచేస్తే వచ్చే డబ్బులు తమ జల్సాలకు సరిపోకపోవడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్ చేసి డబ్బు సంపాదించాలని అనుకున్నారు. గత నెల జూలై 30వ తేదీ అవినాష్ మరియు సల్మాన్ లు కలిసి తెలిసిన వారి దగ్గర పల్సర్ బైక్ తీసుకొని ఇద్దరు కలిసి కాజీపేట నుంచి బయలుదేరి దొంగతనం అవకాశం కోసం చూస్తూ వరంగల్ దాకా వచ్చారు. వరంగల్ చౌరస్తా బీట్ బజార్ లోని పూజా సామానులు అమ్మే దుకాణంలో ఒక వృద్ధురాలు ఒంటరిగా ఉండడం చూశారు. ఆ గల్లీలో కొద్దిసేపు అటు ఇటు తిరిగి సుమారు రాత్రి 9:30 గంటల ప్రాంతంలో జన సంచారం తక్కువగా ఉండటంతో అవినాష్ ను చీకట్లో బైక్ పై రెడీగా ఉండమని చెప్పి సల్మాన్ షాప్ దగ్గరికి వెళ్లి కొన్ని పూజా సామాన్లు కావాలని చెప్పి డబ్బులు ఫోన్ పే లో పంపిస్తానని చెప్తూ యజమాని అయిన వృద్ధురాలితో మాటలు కలిపాడు. ఒక్కసారిగా వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసుని లాక్కొని ఇద్దరు కలిసి బైక్ పై పారిపోయారు. అక్కడి నుండి కాజీపేటకు వెళ్లి అవినాష్ తీసుకొచ్చిన బండి ఎవరికి కనపడకుండా చెట్లపొదల్లో దాచిపెట్టారు. అక్కడి నుండి ఇద్దరు కలిసి హైదరాబాద్ వెళ్లి అక్కడ పరిచయం ఉన్న అఫ్రోజ్ ను కలిసి, గొలుసు దొంగతనం చేసిన విషయం తెలిపి అట్టి గొలుసును అమ్మి పెట్టాలని చెప్పగా అఫ్రోజ్ తనకు పరిచయం ఉన్న రఫీకి విషయం చెప్పాడు. వారు మాకు వాటా ఇవ్వాలని అడుగగా దానికి సల్మాన్ మరియు అవినాష్ ఒప్పుకున్నారు. హైదరాబాదులో గొలుసు అమ్మడం కుదరకపోవడంతో కాజీపేట లోనే అమ్ముదాం అనుకొని సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఫాతిమా బ్రిడ్జి వద్ద కలుసుకున్నారు. నిందితుడు సల్మాన్ బంగారు గొలుసు తీసుకొని రాగా అవినాష్ చెట్లపొదలో దాచిన బైక్ ని తీసుకువచ్చాడు. అఫ్రోజ్ మరియు రఫీక్ లు హైదరాబాద్ నుంచి వచ్చారు. నలుగురు కలిసి కాజీపేట లో ఏదోఒక బంగారం షాపులో అమ్ముదామని వెళుతుండగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్ళగా వారిని చూసి నిందితులు పారిపోతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుల నుండి సుమారు రెండు తులాల బంగారు గొలుసు మరియు నేరం చేయడానికి ఉపయోగించిన పల్సర్ బైక్ ను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. చైన్ స్నాచర్ల ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐలు వెంకన్న, సాంబయ్య, రాజు, క్రైమ్ పార్టీ సిబ్బంది ఉపేందర్, మహేందర్, శివ, అలీ, సల్మాన్, రాజేందర్, రాజేష్, నాగేశ్వరరావు, సాజీద్ లను ఎసిపి నందిరాం నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసిపితో పాటు మట్టేవాడ ఇన్స్పెక్టర్ గోపి, ఇంతేహజార్ గంజ్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు సిబ్బంది పాల్గొ న్నారు.

# విద్య అభివృద్ధి తోనే దేశం ముందుకు వెళ్తుంది....




### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ

ఏటూరునాగారం, సెప్టెంబర్ 3 ,ప్రజా జ్యోతి:మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఏటూరు నాగారం నార్త్ పాఠశాల యందు వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వారు1,40,000 విలువ కలిగిన 20 డ్యూయల్ డెస్క్ బెంచీలను డొనేట్ చేయడం జరిగింది..ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎటూర్ నాగారం శివం ఉపాధ్యాయ గారు హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ వాషింగ్టన్ తెలుగు అసోసియేషన్ బృందం ఈ పాఠశాలను ఎన్నుకొని విద్యార్థుల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని డబుల్ డెస్క్ బెంచీలను ఇవ్వడం చాలా మంచి విషయం అని వారిని అభినందిస్తూ పాఠశాల విద్యార్థులు ఈ వనరులను ఉపయోగించుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు దాతల యొక్క సహకారంతో పాఠశాలను మరింతగా అభివృద్ధి చేయాలని హాజరైనతల్లిదండ్రులకి సూచించారు. తర్వాత విద్యార్థుల యొక్క అభ్యసన ప్రగతిని పరిశీలించి విద్యార్థులను అభినందించటం జరిగింది మరియు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానం పొంది ఉపాధ్యాయులకి తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు అంతేకాకుండా విద్యార్థులు క్రీడలలో నైపుణ్యం సాధించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ బాధ్యులు పన్యాల నాగార్జున రెడ్డి, రాజేష్ ,గిరీష్ రావు అలినేని, నితీష్ కుమార్ గొల్యాల గార్లను అభినందిస్తూ ప్రతినిధిగా వచ్చినటువంటి బద్దం సుదర్శన్ రెడ్డి గారిని పాఠశాల యాజమాన్యం సత్కరించడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎటూరునాగారం స్కూల్ కాంప్లెక్స ప్రధానోపాధ్యాయులు శ్రీ సాంబశివరావు సర్,ఉపాధ్యాయులు రమాదేవి, రాంబాబు ,సారంగపాణి,గ్రామ పెద్దలు చిన్నకేశవులు, విశ్వనాధ్ , తిరుపతమ్మ ,పెండ్యాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు..



# ఆటో డ్రైవర్ సురేష్ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు






కేసముద్రం, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి):కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో దహన సంస్కారాలకు ఆ నిరుపేద కుటుంబం ఇబ్బంది పడుతున్నారని స్థానికులు సమ్మయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన చిలువేరు సమ్మయ్య గౌడ్ బాధితుడి ఇంటికి చేరుకొని వారి కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం చేయడమే కాక మృతుడి కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటానని, భరోసా కల్పించి నేడు వీరయ్య దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి, పద్మశాలి సంఘం మండలం అధ్యక్షులు సామల నర్సయ్య, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు మాసాడి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్ లు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు ఏ కష్టంలో ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తన వంతు సాయంగా సహాయం చేస్తున్నారని, నిరుపేద కుటుంబాల పట్ల చిలువేరు సమ్మయ్య గౌడ్ చూపుతున్న దాతృత్వానికి సమ్మిగౌడ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్,గండి వీరేందర్,కొండేటి కళాధర్,పద్దతి ప్రశాంత్ గౌడ్,గాజుల ఆశిష్ తేజ,ఎస్కే.అమీర్,కీర్తి సమ్మయ్య,గుండు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల తో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి

**- సిపిఎం సిఐటియు మండలకమిటీలడిమాండ్**

**- సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న**

మరిపెడ,సెప్టెంబర్03 (ప్రజా జ్యోతి) :సిపిఎం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ మండల గ్రామాలలో అకాల భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులను సిపిఎం సిఐటియు బృందం మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న బాధితులను ఉద్దేశించి మాట్లాడుతూ పకృతి వైపరీత్యం వల్ల తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసాయి. అందులో భాగంగా మరిపెడ మండలంలో 30 35 సంవత్సరాల లో ఎన్నడూ చూడని విధంగా నాలుగు రోజుల నుండి విపరీతమైన ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురిసాయి అన్నారు.మరిపెడ మండలంలో పలు గ్రామాలలో ఇళ్లల్లోకి భారీ వర్షాలకు ఇండ్లలోకి నీరు వచ్చి ఇల్లు కూలిపోయాయి రోడ్లన్నీ జలమయము అయ్యాయి. రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే కూలిపోయిన బాధితులకు ఇంద్రమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా వ్యవసాయ కూలీలు పేద రైతులు వారిళ్లల్లో క్వింటాలకొద్దీ బియ్యం క్వింటాల వడ్లు వంట సామాగ్రిలు అన్ని కూడా వరద తాకిల్లో కొట్టుకొని పోయినాయని పోయిన వారికి ఆరు నెలలకు సరిపోను వంట సమాళ్లను మరియు కట్టుకోవడానికి కప్పుకోవడానికి చెద్దర్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే



విధంగా రోడ్లు మరమ్మతు తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. ఈ వరద వల్ల పశువులు మేకలు గొర్రెలు కొట్టుకొని పోయినవారికి నష్టపరిహారం చెల్లించాలని పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా బాధితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కార్యదర్శి పసుపులేటి యాదగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, కోశాధికారి సైదులు, జామ్మూర్తి, సీనియర్ కార్మిక సంఘాల నాయకుడు సురబోయిన భిక్షం, మండల నాయకులు బిక్కు వెన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన నర్సంపేట బిజెపి నాయకులు



నర్సంపేట/ప్రజాజ్యోతి :నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి & కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కంభంపాటి ప్రతాప్,నియోజకవర్గ ముఖ్య నాయకులు రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి చంద్రశేఖర్,మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బంగారు శృతి, దుగ్యాల ప్రదీప్ రావు,కాసం వెంకటేశ్వర్లు,కలిసి నర్సంపేట నియోజకవర్గ పార్టీ సంస్థాగత నిర్మాణ మార్పుల పై మెమొరండం ఇవ్వడం జరిగింది పార్టీ అభివృద్ధి, సభ్యత నమోదు కార్యక్రమం గురించి ప్రత్యేకంగా చర్చించడం జరిగింది.సంస్థాగత నిర్మాణంపై కార్యకర్తలకు ముఖ్య సూచనలు, దిశా-నిర్దేశం చేయడం జరిగింది .ఏకాత్మతా మానవతావాదం &సాంస్కృతిక - ఆర్థిక జాతీయవాదం సిద్ధాంతాలతో దేశ ఐక్యత - శక్తివంతమైన భారత్ నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించాలని- వికసిత్ భారత్ ను సాకారం చేసుకోవాలని. 8800002024 మిస్డ్ కాల్ ఇచ్చి బిజెపిఇండియన్ సభ్యత్వాన్ని స్వీకరించి బిజెపి కుటుంబంలో సభ్యులుగా నర్సంపేటలో అధిక సంఖ్యలో నమోదు చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

# టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపీపీ చంద్రప్రకాష్,



శాయంపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వల్లకటి రాజ్ కుమార్ ను మంగళవారం హైదరా బాదు లోని టిఆర్పిఎస్ భవనంలో మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్, టి ఆర్ పి ఎస్ నాయకులు బాసాని చంద్ర ప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. పద్మశాలి కులస్తుల సంక్షేమానికి పాటు పడాలని, చేనేత కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు. దీనిపై రాజ్ కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోషికే యాదగిరి, నిమ్స్ ఆర్ ఎం ఓ డాక్టర్ రమేష్, టి ఆర్ పి ఎస్ మాజీ గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, టిఆర్పిఎస్ నాయకులు నవీన్, గాజు శ్రీనివాస్, హరి పాల్గొన్నారు.

# పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందిలి



జనగామ జిల్లా సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి):-పాలకుర్తి సమీపంలో వావిలాల క్రాసింగ్ వద్ద ఈరోజు పొద్దున 8 గంటల ప్రాంతంలో ఆర్టీసీ బస్సును లారీ ఢీకొనడం జరిగింది ఇందులో నలుగురు చనిపోయారు మహమ్మద్ నసీమా వయసు 50 పాలకుర్తి గ్రామం జనగామ జిల్లా చనిపోగా జాటోతు హేమాని వయసు 54జాటోతు బుజ్జి వయసు 51 వీరు ఇద్దరు భార్యాభర్తలు చనిపోయారు వీరి స్వగ్రామం టీక్యా తండా వెలకట్ట గ్రామం మండలం తొర్రూర్ జిల్లా మహబూబాబాద్ కుటుంబ సభ్యులు పలు సంఘాల నాయకులు జ నగామ ఏరియా హాస్పిటల్ ఎదురుగా రోడ్డుపై బేటాయించి నిరసన వ్య క్తం చేశారు ప్రభుత్వం చనిపోయిన వారికి 25 లక్షలు ఎక్స్గ్రేషియా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలు సంఘాల నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు సు మారు కిలోమీటర్ పొడవున వాహనాలు నిరువగా ఒకపక్క వానను కూ డా లెక్కచేయకుండా ధర్నా నిర్వహిస్తున్న క్రమంలో స్థానిక ఎస్సై శ్వేత వా రికి సముదాయించే ప్రయత్నం చేసిన వారు వినకపోవడంతో కొద్దిసేపు పోలీసుల బాధితుల మధ్య వాగ్వాదం జరిగింది కలెక్టర్ రావాలని వారు డిమాండ్ చేయడంతో ఎస్సై శ్వేత కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన అనం త రం జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా అక్కడికి చేరుకొని వారి డిమాండ్లను ప్రభుత్వం వివరించి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు అనంతరం సామాజిక సేవకులు మహమ్మద్ యాకూబ్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం చని పోయిన వారి కుటుంబాలు ఆదుకోవాలని వారికి న్యాయం చేయాలని లేని యెడల ఇట్టి విషయంపై మరల ఉద్యమిస్తామని వారు తెలిపారు



## వరద బాధితులకు బియ్యం,నిత్యావసర సరుకులు పంపిణీ



కేసముద్రం, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి): కేసముద్రం పట్టణంలోని అకాల వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసూయ సీతక్క, యంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఆదేశాల మేరకు కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సంతోష్ నగర్ కాలనీ, రామ్ మందిరం గల్లి, హై స్కూల్ రోడ్డు లకు చెందిన 150 కుటుంబాలకు సుమారు 17 క్వింటాళ్ల బియ్యం మరియు మూడు రకాల నిత్యవసర సరుకులను మంగళ వారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా నాయకులు గంట సంజీవరెడ్డి, మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,బండారు దయాకర్, రావుల మురళి, ఓలం రమేష్, వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కదిరి సురేందర్, తెరాల భద్రం, ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లిసతీష్,వసంతరావు, పోలె పాక నాగరాజు, తరాల సుధాకర్, పోలపాలి వెంకట్ రెడ్డి,బనిశెట్టి వెంకటేష్, దామరకొండ ప్రవీణ్ అంగోత్ బల, హనుమ, తరాల సుధాకర్, ఎండి తాజుద్దీన్,ఎండి నవాజ్, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 10 వేల ఆర్థిక సాయం,



శాయంపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి: శాయంపేట గ్రామానికి చెందిన సాయి బాబా పొదుపు మహిళా సంఘం సభ్యురాలు వల్పదాసు స్వరూప కుమారుడు ప్రశాంత్ (26) ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. విషయం తెలుసుకున్న తోటి సంఘం సభ్యులు మంగళవారం సందర్శించి ప్రశాంత్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పదివేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు చిందం నిర్మల, సామల కవిత, బాసాని వనమాల, ధనలక్ష్మి, వంగాల రజిత, రాధాబాయి, శ్రీజ, రమ పాల్గొన్నారు.

## గ్రామాల్లో బీఎల్వోల ఇంటింటా సర్వే



బచ్చన్నపేట, సెప్టెంబర్ 03 : (ప్రజా జ్యోతి):మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎలో వోలు ఇంటింటా సర్వే చేప ట్టారు. ఆయా గ్రామాల్లో బీఎల్వోలు ప్రతీ ఇంటికి తిరిగి ఇంటిలో ఉన్న సభ్యుల ంతా ఒకే వార్డులో ఉండే విధంగా, 18 ఏండ్లు నిండిన వారి పేర్లు సేకరిం చాలన్నారు. జాబితాలో ఓటర్ల పోటోలు తప్పుగా ఉంటే సరి చేసేందుకు ఫారమ్-8 పెట్టించాలన్నారు. మరణాలు, పెళ్లిల్లు అయిన వారి పేర్లు గుర్తించాలన్నారుప్రతీ బీఎల్వో రెండు రోజుల్లో సర్వే పూర్తి చేయాలని డీటీ ఫణికిశోర్ సూచించారు.

# రామచంద్రుని చెరువుకు స్వంత ఖర్చులతో మరమ్మత్తులు.

### మండల పార్టీ అధ్యక్షులు రవీందరు రెడ్డి.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి.:స్థానిక ఎమ్మెల్యే హనుమండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని రోజులుగా విస్తారంగా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా రాయపర్తి మండలం జెతురాం తండా గ్రామపంచాయతీ పరిధిలోని, రామ చంద్రుని చెరువు మత్తడి వద్ద గండి పడి, నీరు వృధాగా పోతుండడంతో స్థానిక రైతులు, గ్రామ ప్రజలు భయభ్రాంతులు& ఆందోళన చెందుతున్న, విషయాన్ని పలువురు ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రేడ్డి దృష్టికి తీసుకెళ్లగా , తక్షణమే సమస్య పరిష్కరించాలని ఆదేశించగా, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలోఅధికారులతో పాటు పరిశీలించి, తమ సొంత ఖర్చుతో మరమ్మత్తు పనులు చేయిస్తున్నరాయపర్తి మండల మాజీ



మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ తో పాటు రాయపర్తి టౌన్ అధ్యక్షులు మచ్చ రమేష్ , గ్రామపార్టీ అధ్యక్షులు వీరు నాయక్,మచ్చ నిల్లయ్య,కోతి వీరయ్య,ఎండీ మహమూద్, ఎండీ అఫ్రోజ్, కుంట రమేష్, గారే బిక్షపతి, గుగులోత్ స్వప్న విజయ్ నాయక్,కుంట రాజు, కళ్యాణ్ గౌడ్, ప్రవీణ్ స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తా.....వేం నరేంద్ర రెడ్డి.



గార్ల,సెప్టెంబర్3(ప్రజా జ్యోతి ):త్వరలోనే గార్ల రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరు చేస్తాయిమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరెంద్ర రెడ్డి అన్నారు.మంగళవారం కారెపల్లి మండలం గంగారం తండాకు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరెంద్ర రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కలసి గార్ల రాంపురం మద్యలో ఉన్నా పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన వేం నరెంద్ర రెడ్డి సీఎం ంవంత్ రెడ్డితో సంప్రదించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.వే నరెంద్ర రెడ్డిని కలసిన వారిలో ఇల్లందు ఏఎంసి మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మన్నెపల్లి సైదయ్య, వెంకయ్య, లింగాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్,కొల్లి వెంకటేశ్వర్లు, యండి మోహిన్, లెనిన్ ,భూక్య అశోక్, నాగార్జున్, తదితరులు తదితరులు ఉన్నారు.

# మృతుల పార్థివ దేహాలను సందర్శించి నివాళు లర్పించి పాడే మోసిన చిలువేరు సమ్మి గౌడ్

### మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ - చిలువేరు సమ్మయ్య గౌడ్

కేసముద్రం, సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి):కేసముద్రం పట్టణం ఎర్రగడ్డ కాలనీకి చెందిన సింగంశెట్టి కృష్ణమూర్తి వారి కుమారులుబ్రతుకుతెరువు కోసం అంబేద్కర్ సెంటర్లో కుసుమ శ్రీ కంగన్ హాల్ పెట్టుకుని వారి కుటుంబం జీవనం కొనసాగిస్తుండగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరద ఉధృతిలో షాపులోని సరుకులనన్నీ కొట్టుకొని పోగా నష్టం జరిగిందన్న బాధలో గుండెపోటుకు గురై మృతి చెందగా మంగళవారం వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులు మృతుని భార్య లక్ష్మి, కుమారులు అనిల్ మధుకర్ కుమార్తెలు మణెమ్మ శ్రీలత లనుసమ్మి గౌడ్ ఫౌండేషన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరామర్శించి ఓదార్చి అంతిమయాత్రలో పాల్గొని పాడేమోసారు. అదేవిధంగా జమలాపురం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఈదుల ప్రభాకర్ తండ్రి ఈదుల కొమురయ్య మృతిచెందాగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించినివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు మృతుని భార్య పద్మ, కుమారులు ప్రభాకర్, యాకన్న,వెంకటేష్, కూతురు రజితలను



పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండి ఆర్థికంగా తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్,కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, ఖాసీం, ఆగేచిన్నవెంకన్న,మదార్,జల్లంపల్లిసుధాకర్, జల్లంపల్లి శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# అంతరించి పోతున్న చెరువులను కాపాడుకుందాం....





హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న..

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి):ప్రకృతి ప్రేమికుడు ప్రజా హృదయం వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత మానుకోట వనజీవి వనమిత్ర దైద వెంకన్న ప్రవంతి దంపతుల చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించగా విచ్చేసిన సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి కొమిరే ఉప్పలయ్య మాట్లాడుతూ"పుట్టినరోజు పెళ్లిరోజు, రాఖీ రోజు,మరియు అశుభ కార్యక్రమాలకు వంటి రోజులలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతిని ప్రాకృతిక శక్తులను దైవ స్వరూపాలుగా ఆరాధించే భారతీయ సంస్కృతిని ముందుకు తీసుకుపోవాలని, స్వార్థపూరిత ప్రయోజనాల కోసము పర్యావరణ నాశనం చేయడం వలన ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అని దానితో పాటుగా వన్య జీవుల పట్ల ప్రేమ దయ,సానుభూతి కలిగి ఉండాలని, మానుకోట ప్రాంతంలో పర్యావరణ కమిటీలను ఏర్పాటు చేసి మొక్కలు నాటి సంరక్షిస్తున్న దైద వెంకన్న తన చిన్నారుల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని వారిని ఆదర్శంగా తీసుకొని మనమందరము ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుక్కల ఉప్పలయ్య, జలగం వీరాస్వామి,దోసపాటి మల్లన్న, పిరోజ్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి సీతక్క ఎప్పటికప్పుడు జిల్లా అధికారయంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు ఉంటాయి
- మీకు చేతైనతే సాయం చెయ్యండి విమర్శలు చేయడం కాదు
- సోషల్ మీడియాలో బ్రతుకుతున్న బిఆర్ఎస్ నాయకులు
- భారీ వర్షాల వల్ల రహదారులపై వందల చెట్లు రోడ్ల మీద పడితే తొలగించాం
- ఇళ్ళు కూలిన వారికి తక్షణ సాయంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు
- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్



భారీ వర్షాల దృష్ట్యా ములుగు జిల్లా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఎప్పటికప్పుడు జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ తెలిపారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడారు.మీకు చేతైనతే సాయం చేయండని, విమర్శలు చేయడం కాదని హితవు పలికారు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.బిఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో బ్రతుకుతున్నారని,విమర్శలు చేయడం మానుకొని ప్రజాక్షేత్రంలో ఉండాలని అన్నారు.సోషల్ మీడియాలో కారుకూతలు కూయడం కాదు గడిచిన 10 ఏండ్లలో మీరు చేసిం దేమిటో ప్రజలకు తెలుసు అని, మేము అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న ఎప్పుడు ప్రజల పక్షమేనని అన్నారు. ఇంట్లో కూర్చొని రాళ్ళు వెయ్యడం కాదని, బయటకు వచ్చి ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ నిరంతరం అన్ని శాఖలతో సమన్వయం చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని,భారీ వర్షాల వల్ల రహదారులపై వందల చెట్లు రోడ్ల మీద పడితే జిల్లా ఎస్పీ చొరవతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా తొలగించడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో లోలెవల్ బ్రిడ్జిలు ఉన్న చోట హై లెవల్ బ్రిడ్జి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని,త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం పనులు చేపడుతుందని అన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని,ఇండ్లు కూలిపోయిన వారికి తక్షణ సాయంతో పాటు 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చే భాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని,ఇంకా రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపిందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు వంకలు పొంగి పొర్లుతున్నందున దయచేసి చేపల వేటకు వెళ్లద్దని అన్నారు.ఆత్యవసరం ఉంటే తప్ప ప్రజలు బయటకు రావద్దని శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయాలని కోరారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొనాలని,అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మూడేళ్ళ లోపు పిల్లల్ని అంగన్వాడీకీ పంపించాలి



పంచాయతీ కార్యదర్శి మోకు కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ మనోహర,

బచ్చన్నపేట, సెప్టెంబర్ 03 :(ప్రజా జ్యోతి):మూడేళ్ల లోపు ఉన్న పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకే పంపించాలని గోపాల్నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మోకు కవిత అన్నారు. మంగళవారం కేంద్రంలో పోషణ్ మా కార్యక్రమంలో బాగంగా ప్రీ స్కూల్ పిల్లలకు, తల్లితండ్రులకు కథను చదివించి ప్ల కార్డులతో అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పూర్వప్రాథమిక విద్యను ప్రైవేటు స్కూల్స్ ధీటుగా చెప్పడానికి కావాల్సిన మెటీరీయల్, అక్టివిటీ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మూడేళ్ల లోపు వారందరిని తప్పకుండా కేంద్రానికే పంపించాలన్నారు. చిన్నారులకు, తల్లులకు, బాలింతలకు, గర్భినీలకు పౌష్టికాహారం అందించడ జరుగుతుందన్నారు. సూపర్వైజర్ మనో హర మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన విద్య అందించడంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. కేం ద్రాల్లో పిల్లల హజరుశాతం మరింత పెంచాలన్నారు. ఈ కార్య క్రమంలో టీచర్లు పస్తం లక్ష్మి, పర్వతం భాగ్యలక్ష్మి, ఆయాలు అంబ వ్వ,యాద లక్ష్మి తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 3 ప్రజాజ్యోతి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాంబమూర్తి సామూహిక దేవాల యం లో నిర్వహిం చబో యే గణపతి న వరా త్రుల ఉ త్సవ కమిటీ అధ్యక్షునిగా క్యా త రాజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. శ్రీ సాంబ మూర్తి సామూహిక దేవాల యం ప్రధాన అర్చకులు భైరవపట్ల వెంకటేశ్వర శర్మ సమక్షంలో మంగ ళ వారం గ్రామస్తులు సమావేశమై గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా క్యాతరాజు రమేష్, ఉపాధ్యక్షులుగా దేవనూరి కుమార్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ అశోక్, కోశాధికారిగా ఎరబాటి మహేందర్, సహాయ కార్యదర్శిగా బత్తిని రాజు, కార్యవర్గ సభ్యులుగా వీణవంక నవీన్, క్యాతరాజు రజనీకాంత్, గుడిమళ్ల రమేష్, వీణవంక ప్రసాద్, తంగళ్ళపల్లి వీరబ్రహ్మం, పోలంపల్లి శంకర్, కట్కూరి శ్రీధర్, నీరటి సంతోష్, దేవనూరి అశోక్, అన్నారపు కుమారస్వామి, వనం రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసన



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి: తెలంగాణ విద్యుత్ ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు మొగుళ్ళపల్లి సెక్షన్ విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ శాఖ ఉపకేంద్రం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు పైస. హరీష్, గూగులోతు శ్రీనివాస్ నాయక్, శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డి.ఎస్.పి



టేకుమట్లసెప్టెంబర్03 ప్రజాజ్యోతిన్యూస్ :భూపాలపల్లిజిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు సబ్ డివిజన్ డీఎస్పీ సంపత్ రావుటేకుమట్ల పోలీస్ స్టేషన్ యందు అన్యువల్ ఇన్స్పెక్షన్ చేశారు.ఇందులో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ రికార్డ్స్ ను పరిశీలించి పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రసాద్ ను మరియుపోలీస్ సిబ్బందిపనితీరును అభినందిం చారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

# 1500 కిలోల భారీ లడ్డుతో బాల గణేష్ కు నైవేద్యం

## - వారాహి చారిటబుల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ సూర్యదేవర



హన్మకొండ, సెప్టెంబర్03 (ప్రజా జ్యోతి): వరంగల్ నగరంలో ఎప్పుడూ లేని విధంగా హైదరాబాద్ బాలానగర్ ఖైరతాబాద్ ఉత్సవాలకు సమానంగా వారాహి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే బాల గణేష్ ఉత్సవాలకు 1500 కేజీలతో భారీ లడ్డును మూడు రోజులు నియమనిష్టలతో తయారు చేయించి గణపతికి నైవేద్యంగా సమర్పిస్తున్నామని వారాహి చారిటబుల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ సూర్యదేవర తెలిపారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రాంతి కుమార్ మాట్లాడుతూ వారాహి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 1500 కిలోల భారీ లడ్డును ఏర్పాటు చేస్తున్నామని దీనికి డోసల్ కాట్ వారు పూర్తి బాధ్యత ఖర్చుని భరించారని తెలిపారు.ఈ కార్యక్రమానికి నగర ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని గణపతి దేవుడిని దర్శించుకుని భారీ లడ్డున వీక్షించాలని వారాహి చారిటబుల్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ దేవర కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సంతోష్ కుమార్, కోశాధి, కారి పూర్ణచందర్, ట్రస్ట్ మెంబర్ నాగ శృతి తదితరులు పాల్గొ న్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



టేకుమట్లసె ప్టెంబ ర్ 03 ప్రజా జ్యో తిన్యూస్ :మ ండ లంలోని వెంకట్రా వుపల్లి(బి) గ్రామం లోఇ టీవల మర ణించి న పెరుమండ్లరమేష్ గౌడ్ దశదినకర్మ మంగళవారం రోజున వారి కుటుంబానికి మండలం లోనిగౌడ సోదరులు ఎవరికి తోచిన వి ధంగాఎంతో కొంతఆర్థి కసహా యం 18500/- రూపాయలు వారి ఇద్దరుపిల్లలమీద బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసినారు.వారి కు టుంబసభ్యులుగౌడ సోదరులకు కృ తజ్ఞతలు తెలిపినారు. కుల వృత్తినేదైవంగా అనుకోనిబ్రతికేగౌడ సోదరు లు మండలంలోనిఉన్న గౌడ సోదరులకు ఏ ఆపతివచ్చినా మండలంలోనిగౌడ సోద రు లుఏకమెమానవసేవేమాధవ సేవగా తోచినవిధంగా ఆర్థికసాయ ంచే సివారి కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ సోదరులందరూ ఐకమ జత్యంగా ఉండాలని మండలంలోని గౌడ సంఘంనాయకులు అన్నారు.

# మాదిగ ఉద్యోగుల ఉపాధి హామీ విభాగం జిల్లా ఇంచార్జిగా లంజపెల్లి రాము మాదిగ

## - ప్రకటించిన ఎంఇఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) అనుబంధ సంఘమైన మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ములుగు జిల్లాలో పని చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగం ములుగు జిల్లా ఇంచార్జిగా లంజపెల్లి రాము మాదిగను నియమించడం జరిగిందని ములుగు ఎంఇఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా నర్సయ్య మాదిగ మాట్లాడుతూ.. గోవిందరావుపేట ఎంపిడిఓ కార్యాలయం లో (జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) టెక్నికల్ అసిస్టెంట్ గా ఉపాధి హామీ పథకం వ్యవస్థ ప్రారంభం నుండి పనిచేస్తున్న లంజపెల్లి రాము మాదిగ ఎమ్మార్పీఎస్ లో వివిధ హోదాలలో పని చేసిన పోరాట క్రమశిక్షణను గుర్తించి ఎంఈఎఫ్(జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగం)నకు జిల్లాకు ఇంచార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లు రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ దేశంలో పీడిత వర్గాల కోసం ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. మహాజన సోషలిస్టు రాజ్యాధికారం దేశానికి ఏకైక మార్గమని అందులో భాగంగా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధంగా(జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగం)జిల్లా ఇంచార్జిగా లంజపెల్లి రాము మాదిగను నిర్మించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు 30 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ ఎమ్మా ర్పీఎస్ రాష్ట్రంలో, దేశంలో పీడిత వర్గాల పోరాటం చేయడమే కాకుండా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆరోగ్యశ్రీ పోరాటం దేశ స్థాయిలో ఆయుష్మాన్ భవ పథకానికి దారితీసిందని,ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉద్యమాలు చేసి జిఓలు సాధించిన చరిత్ర మంద కృష్ణ మాదిగకు దక్కిందని తెలిపారు.జిల్లాలో ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధరంగాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు,మహాజన గ్రామ పంచాయతీ ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీ ఉద్యోగులు, వైద్య ఆరోగ్య శాఖ ఆశా ఉద్యోగు లతో అన్ని విభాగాలకు మాదిగ ఉద్యోగుల సమాఖ్య నిర్మాణం చేసుకొని సంఘటిత శక్తితో మంద కృష్ణమాదిగ నాయకత్వంలో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలి

## - కలెక్టర్ డా. సత్య శారదా

## - మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ఆవిష్కరణ




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి) : వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించాలని, మట్టి విగ్రహాలనే ప్రతిష్టించేలా అందరిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణంపై అవగహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాన్నీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగంగా 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రతి జిల్లాకు 2000 వేల మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అవగాహన కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా పర్యావరణ సందేశాతో ప్రదర్శన, ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు కాలుష్య నియంత్రణ మండలి సిద్ధమౌతుందన్నారు. చెరువుల్లో మట్టి మేటలను తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని, మట్టితో వినాయక విగ్రహాలు తయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను గడువులో పూర్తి చేయాలి

## ఇందిరా మహిళా శక్తి పట్ల నిర్లక్ష్యం తగదు

## సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య



వర్ధన్నపేట సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలన్నీ నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని వర్ధన్నపేట డిఆర్డిఏ-సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో గ్రామైక్య సంఘాల వివోఏలకు క్లస్టర్ లెవెల్ రివ్యూ మీటింగ్ ను నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగమైన పెరటి కోళ్లు, పాడి గేదలు, మదర్ యూనిట్ (పౌల్ట్రీ ఫామ్), మైక్రో ఎంటర్ప్రైజెస్, మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయుటకు అర్హత ఆసక్తిగల లబ్ధిదారులను గుర్తించాలని తెలిపారు. అర్హులందరికీ సకాలంలో బ్యాంకు, స్త్రీ నిధి, సిఐఎఫ్ ద్వారా రుణాలు ఇప్పించి గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. అంతేకాకుండా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయించి మహిళలందరినీ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని అన్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కేటాయించిన టార్గెట్లను ఈనెల పదిలోపు పూర్తి చేయాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఉప్పరపల్లి వివో ప్రతినిధులు కట్ట రజిత, దాడి భవాని, వడి సంధ్య ఇల్లంద కడారి గూడెం ఉప్పరపల్లి వివోఏలు తక్కలపల్లి శోభ, ఆకుల స్రవంతి, రమ్య, కత్తి, స్రవంతి, రమ, మమత తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు డిమాండ్




వర్ధన్నపేట సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి):తుఫాను వల్ల పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత మూడు రోజులుగా పడిన భారీ వర్షానికి ఉమ్మడి జిల్లాలోని మహబూబాబాద్ వరంగల్ ములుగు భూపాలపల్లి హనుమకొండ జిల్లాల్లో వరి పత్తి పంటలు దెబ్బతిన్నయని ఆయన అన్నారు. వర్షం బీభత్సం వల్ల చెరువులు కుంటలు తెగి పంట చేతికి వచ్చే సమయంలో నీటిపాలైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టినప్పటికీ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేలు ప్రకటించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.గత మూడు నెలల కాలంలో ఎకరానికి ఇప్పటికే 15 వేలకు పైగా ఖర్చు చేశారని ఇందులో కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తుఫాను వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి 25 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ఇవ్వాలని అలాగే పశువులు కోళ్లు కోల్పోయిన వారికి తగిన నష్టపరిహారం ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఇనుప కంచెలతో ఇరుక్కుపోయిన చెత్త తెగిన కట్ట

### ముదిరాజుల ఆశకు మూగబోయిన రైతు సుమారు 105 ఎకరాల్లో పంట నష్టం




నరసింహులపేట సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి) : నర్సింహులపేట మండల కేంద్రంలో అకాలంగా కురిసిన వర్షాలకు ముదిరాజుల నిర్మించిన కంచె కారణంగా బంధం చెరువు కట్ట రెండు చోట్ల తెగిందంటూ రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు కట్ట తెగడంతో చెరువు కింద సుమారు 150 ఎకరాల పంట నష్టం జరిగినందున నరసింహుల పేట రైతులు రైతు సంఘాలు తాసిల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాలో భాగంగా పంట నష్టపోయిన రైతులందరూ కూడా తహసిల్దార్, నాయబ్ తాసిల్దార్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు రైతు సమన్వయ కమిటీ అధ్యక్షతన నవీన్ మాట్లాడుతూ నర్సింహులపేట ముదిరాజులు, ముదిరాజ్ సంఘాలు బంధం చెరువు మత్తడిపై ఎలాంటి అనుమతులు లేకుండా ఇనుపకంచెను నిర్మించడం కారణంగా అకాలంగా కురిసిన వర్షాలకు చెత్తాచెదారం మరియు ఇతర వేస్టేజ్ అంతా కొట్టుకు వచ్చి మత్తడి పైనుంచి పోవాల్సిన వరదకు అడ్డుగా పోవడంతో చెరువు లో నీరు మరియు ఊరు వరద ఆపై చెరువు వరద మొత్తంగా కలిపి చెరువు కట్ట రెండు చోట్ల తెనడం జరిగింది. ఇందుకు పూర్తి బాధ్యత ముదిరాజు సంఘాలు వహించాలని డిమాండ్ చేస్తున్నారు అలాగే చెరువు కట్ట తెగడం వలన ఆ చెరువు కింద పారకం ఉన్న సుమారు వంద నుండి 150 ఎకరాల పొలాలు ఇసుక మేటలు కట్టి ఎంతో పంట నష్టం జరిగింది. అందువల్ల సుమారు వందమంది రైతులు నష్టపోవడం జరిగింది అలాగే కరెంటు స్తంభాలు కూడా కొట్టుకుపోవడం జరిగిందన్న ఈ నష్టానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని కోరుకున్నారు అలాగే రైతులందరూ కూడా రైతు వేదిక దగ్గరికి వచ్చి వ్యవసాయ అధికారికి వినతిపత్రం అందజేసి పంట నష్టాన్ని అంచనా వేయమని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు....

# ఖమ్మంలో పారిశుద్ధ్య సేవలకు వరంగల్ బల్దియా సిబ్బంది

### - మేయర్, కమిషనర్ ఆదేశాల మేరకు పారిశుద్ధ్య సేవల నిర్వహణ




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 03(ప్రజా జ్యోతి): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం జిల్లాను వరదలు ముంచెత్తడంతో తద్వారా ఏర్పడిన బురదను తొలగించి అక్కడి ప్రజలకు పారిశుధ్య సేవలు అందించడానికి మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం నుండి పారిశుధ్య సిబ్బంది బయలుదేరి వెళ్లినట్లు బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ల ఆదేశం మేరకు బల్దియాకు చెందిన 150 మంది పారిశుద్ధ్య సిబ్బందితో పాటు 10 స్వచ్ఛ ఆటోలు, 5 ట్రాక్టర్లు ఒక రోబో (బాబ్ కార్ట్) పంపడంతో పాటు సిబ్బందికి పనిముట్లతో పాటు వర్షం నుండి రక్షణకు రెయిన్ కోట్లు దుప్పట్లను అందజేశామని ఆహార పొట్లాలను కూడా అందజేయనున్నట్లు సి ఎం హెచ్ ఓ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సానిటరీ సూపర్వైజర్లు భాస్కర్, నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ రాజ్, సంపత్ రెడ్డి, అనిల్, చీకటి ప్రకాష్, జవాన్లు కొత్తకొండ శీను, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాద మృతులకు ఎక్స్గ్రేషియే చెల్లించాలి




### ప్రభుత్వ ఆసుపత్రి లో 24 గంటలు వైద్యం సేవలు అందించాలి ఎమ్మెల్యే తక్షణం చర్యలు తీసుకోవాలి సిపిఐ ( ఎంఎల్ ) లిబరేషన్ డిమాండ్

పాలకుర్తి సెప్టెంబర్ 03( ప్రజా జ్యోతి ): వావిలాల లోని రైస్ మిల్ వద్ద జరిగిన బస్సు ప్రమాదం లో మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షలు చొప్పున ఎక్స్గ్రెషియ చెల్లించాలని సిపిఐ ( ఎంఎల్ ) లిబరేషన్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. రోడ్ ప్రమాదనికి గురైన బాధితులను పరామర్శించిన అనంతరం రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ బస్సు, లారీ ప్రమాదం లో ముగ్గురు మృతి చెందరని వారికీ ఒక్క కుటుం బానికి 25 లక్షల చొప్పున ఎక్సగెసియా చెల్లించలని గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల సేవలు అందడం లేదని గ్రామీణ ప్రజల నష్ట పోతున్న రన్నారు. పూర్తి స్థాయిలో డాక్టర్స్ లేక వైద్య సేవలు అందడం లేదని, గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ని కోరారు. గతంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయరని, వారు మాయమాటలు చెప్పి ఇక్కడి ప్రజలకు అన్యాయం చేశారని తెలిపారు. పాలకుర్తి ప్రజలు మిమ్మల్ని ఆదరించరని పూర్తిస్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలోజిల్లానాయకులుజీడి.సోమయ్య,తాళ్లపల్లిల్లయ్య, మండల కార్యదర్శి కనకటి.కళింగరాజు తదితరు లు ఉన్నారు.

# బీసీ కులగణన చేపట్టి తీరాల్సిందే

### - బిఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్
### - బీసీ ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకుల మద్దతు




హన్మకొండ, సెప్టెంబర్03(ప్రజా జ్యోతి):కాంగ్రెస్ ప్రకటించిన కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రజక పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చాపపర్తి కుమార్ గాడ్గే చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. హనంకొండలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనం బస్టాండ్ వద్ద దీక్ష చేస్తున్న కుమార్ కు బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పులి రజనీకాంత్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పకుండా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోపే బీసీల కుల గణన చేపట్టాలని కోరారు. బడ్జెట్లో 20000 కోట్లు కేటాయించకపోవడం బీసీలకు అన్యాయం చేయడమే అన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ సైతం బీసీలకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం సైతం బీసీలకు 10 లక్షల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్య రాజకీయ ఉద్యోగ రంగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీ నారాయణ, సాయిని రాజేందర్, క్రాంతికుమార్, సురేష్, నాయకులు జానకిరాములు, శ్రీనివాస్, రమేష్ చారి, మహేష్, భీమ్ రాజు, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఓ ఎస్ డి బోనాల కిషన్ పర్యటన



భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలంలో ఓ ఎస్ డి బోనాల కిషన్ మంగళవారం రోజున పర్యటించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే గ్రామంలో స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి మావోయిస్టుల కదిలికలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి,మ హాదేవపూర్ సిఐ రామచందర్ రావు, పలిమేల ఎస్సై తమాషా రెడ్డి పాల్గొన్నారు.

## టీచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలి.

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజా జ్యోతి): భీమదేవరపల్లి. కులం పేరుతో దూషించిన టీచర్లను తక్షణమే సస్పెండ్ చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు . మంగళవారం ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ... ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను కులం పేరుతో అవమానించిన టీచర్లను వెంటనే సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.శంషాబాద్ మండలం పాలమాకుల కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులను మీ ఎస్సీల దగ్గర వాసన వస్తుందని, దుర్భాషలాడుతూ బూతులు తిడుతూ అవమానించి కులం పేరుతో దూషించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.టీచర్లు దళిత గిరిజనులు పాఠశాలలో ఎక్కడ కూడా గత 75 సంవత్సరాల నుండి ఈరోజు వరకు మాకు చదువుకునే స్వేచ్ఛ అవకాశం లేకుండా పోయిందని చెప్యాల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి నాణ్యమైన విద్య,భోజనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు,పిల్లలు భోజనం బాగాలేదు అని అడిగితే వారిని కట్టెకు నూనె పూసి కొట్టడం, తిట్టడం ఇబ్బందులు పెడుతూ పసి పిల్లలని చూడకుండా కొట్టడం వేధించడం మానసికంగా గురిచేయడం బాధాకరమన్నారు.పాఠశాల ఆవరణంలో శుభ్రంగా ఉంచాలని పిల్లలకు ఫిల్టర్ వాటర్ తో పాటు నాణ్యమైన విద్యను అందించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పిల్లలు తల్లిదండ్రులను వదిలిపెట్టి హాస్టల్ లో చదువుతున్న వారిని ప్రోత్సహిస్తూ చక్కగా చదువుకోవాలని విద్యాబుద్ధులు అందించే టీచర్లు కులం పేరుతో పిల్లలను మానసికంగా కృంగదీసే విధంగా మాట్లాడడం చాలా బాధాకరం ఇటువంటివి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూర్బా పాఠశాలలతో పాటు మిగతా రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వం ఇటువంటివి జరగకుండా కఠినమైన చర్యలు చేపట్టి నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# కుడా లో గ్రామాలను విలీనం చేస్తే లాభనష్టాలను ప్రజలకు తెలియజేయాలి,



శాయంపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి : మండలంలోని కొన్ని గ్రామాలను కుడా పరిధిలోకి, చేర్పిస్తే ప్రజలకు వచ్చే లాభనష్టాల గురించి తెలియజేయాలని బహుజన సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కుడా పరిధిలోకి వెళ్లే గ్రామాల్లో ఉన్న ప్రజలకు (కుడా)అంటే ఏంటో కూడా తెలియదని అన్నారు. భవిష్యత్తులో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో విలీనం చేయడం మూలంగా ఈ గ్రామాలలో ఉన్న ప్రజలకు ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో ఎలాంటి నష్టాలు ఉంటాయో వివరంగా తెలియజేయాల్సిన అవసరం కూడా అధికారులపై ఉందని అన్నారు.ఇప్పటికే శాయంపేట మండలం ఎటు కాకుండా పోయిందని నియోజకవర్గ%శ% భూపాలపల్లిలో, డివిజన్ పరకాలలో, జిల్లా హనుమకొండలో, కొనసాగుతూ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని వాపోయారు. విలీనం అయ్యే గ్రామాలలోని ప్రజల అభిప్రాయాలు తీసుకొని, ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని నిదానంగా వ్యవహరించాలని అన్నారు. తక్షణమే (కుడా) కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు విలీనం అయ్యే గ్రామాలను సందర్శించి అక్కడి ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాతనే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో శాయంపేట మండలం నియోజకవర్గం గా ఉండేది, కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థం కోసం నియోజకవర్గాన్ని లేకుండా చేశారని అన్నారు.మండల కేంద్రాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు పూనుకున్నారని, ఇలాంటి వ్యవహార శైలి మంచిది కాదని తక్షణమే సంబంధిత గ్రామాలలో ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని దానికి అనుకూలంగా వ్యవహరించాలని అన్నారు. లేనియెడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత మండల నాయకులు మారపల్లి సుధాకర్,నత్తి స్వామి, రమేష్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పరిశుభ్రత పాటించాలి

### - జడ్పీ సీఈవో విద్యాలత



హన్మకొండ, సెప్టెంబర్03(ప్రజా జ్యోతి): గ్రామాలలో పరిశుభ్రత పాటించి డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నుండి రక్షణ పొందాలని హనుమకొండ జడ్పీ సీఈవో విద్యాలత సూచించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న సానిటేషన్ పనులను స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ముందుగా కేజీబీవీ పాఠశాల ముందు జిపి సిబ్బందిచే డ్రైన్ లో పిచ్చిమొక్కలు తొలగించి శానిటేషన్ లో భగంగా బ్లీచింగ్ చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఇందిరానగర్ జిపిలో జంగం మొగిలి ఇల్లు భారీ వర్షాలకు కూలినందున పర్యవేక్షించి కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఆదుకుంటామని బాధితులకు భరోసా ఇచ్చారు. అనంతరం గోపాల్పూర్ జిపిలో ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లతో సమావేశం లో పాల్గొని ఫ్రైడే.డ్రైడే.ట్యూస్ డే కార్యక్రమాలు, ఫీవర్ సర్వే గురించి తెలుసుకొని అవసరం అయిన చోట క్యాంప్ లు నిర్వ హించి డంగు, మలేరియా అరికట్టాలని సూచనలు ఇచ్చారు. పీహెచ్సి మందు నీటిలో దోమల నివారణకు అయిల్ బాల్స్ వేయించి నీటి నిలువలేకుండా చూడాలని పంచయితి కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రవిబాబు, పంచాయతీరాజ్ ఏఈ ఉమామహేశ్వర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్ రెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో పేర్లు సరి చేసుకోవాలి.

### ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు..



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి.:ఓటర్ల జాబితాలో పేర్లు సరి చూసుకోవాలనిమండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు కోరారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ అనుసరించి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 6వ తేదీన గ్రామ పంచాయతీ వార్డ్ ల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే 7 వ తేదీ నుండి 13 వ తేదీ తేదీ వరకు పంచాయతీ కార్యదర్శి ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారికి సమర్పించాలని 19 వ తేదీ వరకు వాటిని పరిశీలించి పరిష్కరించి 21వ తేదీన ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని సహాయ ఎన్నికల అధికారి పెద్ది ఆంజనేయులు తెలిపారు.ఓటర్ల జాబితా విషయంలో మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులతో తేదీ 10.09.2024 రోజు అవగాహన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# సొంత గ్రామానికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతం: బొడ్డుపల్లి వెంకటాచారి

## ధైర్యంగా ఉండండి నేనున్న: అధైర్య పడకండి నేను వచ్చాను....

డోర్నకల్ సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి)...గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఆకేరువాగు ఉధృతంగా ప్రవహించిన కారణంగా మహబూబాబాద్ జిల్లా ములకలపల్లి గ్రామాన్ని అతలాకుతలం చేసి 150 కుటుంబాలు సర్వం కోల్పోయేలా చేసింది వారికి ధైర్యంగా నేనున్నా మీరు అధైర్య పడకండి అంటూ బొడ్డుపల్లి వెంకటాచారి మానవతా హృదయం చాటి 150 కుటుంబాలకి 10 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన గడ్డ అల్లాడిపోతుంటే తన గుండె తరుక్కుపోయి హుటా హుటిన గ్రామానికి వచ్చి ప్రతి కుటుంబానికి అండగా ఉంటా అని వారికి భరోసా ఇచ్చారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా నిరంతరం కష్టాల్లో ఉన్న గ్రామ ప్రజలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు.ఒకసారి అవకాశం ఇస్తే భవిష్యత్తులో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీర్చి దిద్దుతనని చెప్పారు. అనంతరం ఆకేరు



ప్రవాహానికి ధ్వంసమైన రోడ్లు వ్యవసాయ పంటలను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. సొంత గ్రామానికి సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డీఎస్ జగదీష్, మాజీ ఉప సర్పంచ్ శేషయ్య, శీను శోభన్ బాబు, రామకృష్ణ,ఇంజన్ రామకృష్ణయ్య,పుల్లయ్య,నాగరాజు,మహేందర్, బొడ్డుపల్లి శశి,అనిల్, ఉపేందర్, సామేల్,బంఢ్ల వెంకన్న, పుల్లారావు, పెంటయ్య,లింగయ్య ,తదితరులు పాల్గొన్నారు..

# పోలీస్ నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధ లతో గణేష్ నవ రాత్రులు నిర్వహించాలి

- గణేష్ మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు
- ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, మామునూరు ఏసిపి తిరుపతి, సిఐ రాజగోపాల్

పర్వతగిరి, సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి): వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మామునూరు ఏసిపి తిరుపతి ఆధ్వర్యంలో గణేష్ మండప నిర్వాహకులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోవు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్వతగిరి మండల పరిధిలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలను నిర్వాహకులు ఏర్పాట్లకు సన్నద్ధం చేసుకోవడానికి ముందుగా గణేష్ నవ రాత్రి నిర్వహకులు పాటించాల్సిన నిబంధనలపై పోలీస్ అధికారుల సూచనలు పాటించాలి అన్నారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ 1) గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా ముందుగా పోలీసుల అనుమతి పొందాల్సి ఉంటుందని. 2) గణేష్ మండపాల నిర్వహకులు పోలీసుల ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్‌వెబ్‌సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. 3)దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్లైన్ ద్వారా అనుమతులు జారీ చేస్తారు. 4) గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. 5)మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో లేదా స్థల యజమానితో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. 6) గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి.షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి.7) గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.8) వృద్ధులు,చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. 9) సుప్రీంకోర్టు



ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.10) ఎట్టిపరిస్థితులలోను డిజేలను ఏర్పాటు చేయరాదు. 11)గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేసుకోవాలి. 12) గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.13) గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. 14) గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి. 15) గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాలు ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటం పై పూర్తిగా నిషేధం.16) విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.17) మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎస్ ఐ భోగం ప్రవీణ్,సంగ్యం, గీసుకొండ, ఏనుమాముల, మామునూర్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల గణేష్ మండప నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 5న కలెక్టరేట్ లో జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవం

- హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి

హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్03(ప్రజా జ్యోతి):జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని ఈ నెల 5న హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించబడుతాయని హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు , జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు ఈ కార్యక్రమములో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ సంధర్భముగా హనుమకొండ జిల్లాలో విద్యా రంగములో విశేష కృషి చేసిన ఉపాధ్యాయులను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంచేయాలనిఆమెకోరారు.

# పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలి.



## ఆత్మకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన.

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజాజ్యోతి): ఆత్మ కూర్. పౌష్టికాహారం లోపంతో జీరో నుంచి 59 నెల పిల్లలు ఎత్తు బరువు పెరగడం లేదని సమిష్టి కృషితో పౌష్టికారాన్ని అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్పందన అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది, అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి నిరుపేద పిల్లలకు పౌష్కారాన్ని లక్ష్యంగా పని చేస్తామన్నారు. అందరితో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్రమాణం చేయించారు.బుధవారం నుండి ప్రతి అంగన్వాడి సెంటర్లో పిల్లలందరికీ పౌష్టికాహారం అందించే విధంగా చూడాలన్నారు.

# తెలంగాణ, ఛత్తీస్ ఘడ్ మధ్య రాకపోకల బంద్

హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలను వరుణుడు వణికిస్తున్నాడు.. తెలంగాణలో వర్షాలు దంచి కొడుతున్నాయి. వానల తీవ్రతకు వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి. పంటలు దెబ్బతిన్నాయి. ఎక్కడికక్కడ రోడ్లు, రైల్వే ట్రాకులు సైతం తెగిపోతున్నాయి. పలు చోట్ల చెట్లు, కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీ వర్షాలు, వరదల కారణంగా గోదావరికి వరద పోటెత్తింది. ఈ క్రమంలోనే వాజేడు మండలంలోని టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి గోదావరి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిపివేసి అధికారులు, పోలీస్ యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేశారు.ములుగు జిల్లా వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామం వద్ద హైదరాబాద్ టూ భూపాలపట్నం 163 జాతీయ రహదారి పైకి భారీగా గోదావరి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా ఇరు రాష్ట్రాలకు రాకపోకలను నిలిపివేశారు అధికారులు. మరోవైపు భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకి రావొద్దని హెచ్చరించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## అధ్వానంగా ఆత్మకూరు బస్టాండ్.....



**ఆత్మకూర్ , సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి.**

జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ఆత్మకూర్ కొత్త బస్టాండ్ కనీస వసతులు లేక ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వరంగల్ నుండి రాజమండ్రి, గుంటూరు వెళ్లే 163 జాతీయ రహదారిని అనుకుని ఉండడంతో నిత్యం మండలంలోని ప్రయాణికులు ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. బస్టాండ్ లో నిలబడే కనీస వసతులు లేక చిరుజల్లుకే బురదమయం కావడంతో వాహనాలు లోపటికి రాకుండానే రోడ్ పై నుంచి వెళుతున్నాయి. జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాది వాహనాలు, ఇసుక లారీలు అతివేగంగా అజాగ్రత్తగా వెళుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాల కోసం వచ్చే ప్రయాణికులు తాగునీటి కోసం ఓటర్లకు వెళితే వారు సేదరించుకుంటున్నారు. మరుగుదొడ్లు పని చేయకపోవడంతో ఇతర గ్రామాల నుంచి వచ్చిన మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. బస్టాండ్ లో నిలబడకుండా బురదమయం కావడంతో రోడ్లపైనే నిల్చుంటున్నారు. ప్రభుత్వాలు మారినా కూడా కొత్త బస్టాండ్ పరిస్థితి మారడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరును ఏర్పాటు చేశారు. గానీ కరెంట్ కనెక్షన్ లేక నీటి వసతులు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు కనీసం వాచ్మెన్ కానీ, స్వీపర్ లేక ఎక్కడి చెత్త అక్కడనే ఉండటంతోపాటు మూత్రశాల నుండి దుర్వాసన దుర్గంధం వెదజల్లుతుంది. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కొత్త బస్టాండ్ ను వెంటనే వసతులు కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న వివరాలు సేకరించాలి

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03(ప్రజాజ్యోతి) :మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తహసిల్దార్స్, ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు,సంబంధిత అధికారులతో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న గృహాలు, ప్రాణ, ఆస్తి, పశు, నష్టం, పంట నష్టం, తదితర అంశాలపై

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,:ఈ సందర్భంగా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన జరిగిన సందర్భంలో, జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు , వరదల కారణంగా దెబ్బతిన్న గృహాలు, రోడ్లు, చెరువులు, కుంటలు, వాగులు, వంతెనలు, పశు సంపద, పంట, నష్ట వివరాలు, పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేసుకొనుటకు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెంట వెంటనే సర్వేలు నిర్వహించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం తో గ్రామాలు పట్టణాల్లో సానిటేషన్, నిర్వహించాలని, అవసరం అయిన చోట అధికంగా సిబ్బందిని కేటాయించుకోవాలని సూచించారు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు,జిల్లా స్థాయిలో పురపాలక సంఘాలు, గ్రామపంచాయతీ , లలో రేపటినుండి వెంటనే ఇంటింటి సర్వే నిర్వహించి ముఖ్యమంత్రి సూచించిన సూచనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు,రోడ్లు, భవనాలు, చెరువులు వాగులు డ్యామేజ్ కూడా చేపట్టాలని, ఈ వరదల కారణంగా గ్రామాలలో సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, పాసుబుక్కులు పోగొట్టుకుంటే వాటికి సంబంధించి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జెడ్పి సీఈవో నర్మదా, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి , ఐ బి, , పి ఆర్, ఈ ఈ అన్ని జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వచ్చాడు వెళ్ళాడు ఒనగూరింది ఏమీ లేదు..

### వీరన్న మోదుగు గడ్డ తండా..........



డోర్నకల్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి : గత ఐదు రోజులుగా డోర్నకల్ మండలంలో కురిసిన వర్షాలకు ప్రకృతి భీకరంగా కన్నెర్ర చేసి కురిసిన అకాల వర్షాలకు ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించి మండలంలోని ములకలపల్లి శివారులో ఉన్న రెండు బ్రిడ్జిలు ధ్వంసం అయి మోదుగడ్డ తండా, దుబ్బగడ్డ, గ్రామాల నందు కనీ విని ఎరుగని రీతిలో ప్రజలకు కష్టాలు వచ్చినప్పటికీ ముంపు ప్రాంతాలను కనీసం పరమర్శించడానికి అధికార యంత్రాంగం, కాంగ్రెస్ మంత్రులు తెలంగాణ రాష్ట్రంలో ఎవరు లేరా అంటూ ఎద్దేవా చేశారు. ములకలపల్లి గ్రామంలో రెండు బ్రిడ్జిలు ధ్వంసమైనప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డోర్నకల్ ప్రాంతానికి వచ్చి కనీసం పట్టుమని పది కిలోమీటర్ల దూరం కూడా లేని బ్రిడ్జిలను చూడకుండా చుట్టపు చూపుగా వచ్చి పట్టీ పట్టనట్టుగా వెళ్లిపోయాడు. ఎందుకు వచ్చాడో ఎందుకు వెళ్ళాడో డోర్నకల్ మండలానికి ఏమి ఒనగూరిందో స్థానిక ఎమ్మెల్యే గాని స్థానిక నేతలు గాని ప్రజలకు జవాబు చెప్పాలని ఎద్దేవా చేస్తూ కనీసం ముంపు కు గురైన డోర్నకల్ మండలంలోని కుటుంబాలను పరామర్శించకుండా లక్షల ఎకరాల పంట పొలాలు ధ్వంసమైనప్పటికీ ముఖ్యమంత్రికి కంటికి కనిపించలేదా రైతులు గుర్తుకు రాలేదా అంటూ మోదుగడ్డ తండ గ్రామానికి చెందిన వీరన్న మండిపడ్డారు. ఖమ్మం నుంచి మహబూబాబాద్ కు వెళ్లడానికి సరైన రోడ్డు మార్గం లేనందుననే గత్యంతరం లేని పరిస్థితిలో డోర్నకల్ మీదుగా మహబూబాబాద్ కు వచ్చినాడు తప్ప డోర్నకల్ ప్రజల మీద ప్రేమతో కాదని డోర్నకల్ ప్రజల కోసం కానే కాదని దుయ్యబట్టారు.

## పగలు సాయం... రాత్రి చోరీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో వెరైటీ దొంగల బండారం బయటపడింది. ఉదయం.. దర్జాగా నటించి, రాత్రి అయితే చాలు, చటుక్కున మాయం చేస్తున్నారు. పక్కా స్కెచ్ వేసిన హైదరాబాద్ పోలీసులు కేటుగాళ్ల గుట్టురట్టు చేశారు. బోరుబండ ప్రాంతంలో రాత్రి వేళల్లో ఓ విచిత్రమైన సంఘటన చోటుచేసుకుంది. బీఎస్ఎన్ఎల్ కంపెనీకి సంబంధించిన భూగర్భ కేబుల్స్‌ను దొంగతనం చేశారు. అనుమానం వచ్చి సీసీ కెమెరా పుటేజీ చెక్ చేయడంతో అసలు భాగోతం బయటపడింది.బోరబండ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ కంపెనీకి సంబంధించిన భూగర్భ కేబుల్స్ పనులు జరుగుతున్నాయి. 14 మంది సభ్యులతో కూడిన ఒక గ్యాంగ్ కూలీల అవతారం ఎత్తారు. ఈ గ్యాంగ్ సభ్యులు రోడ్డు పనుల కోసం కార్మికులుగా మారిపోయి, రాత్రి పూట తమ కార్యాచరణను కొనసాగించారు. అందరూ ఒక్కసారిగా వచ్చినట్లు కాకుండా, ఈ గ్యాంగ్ సభ్యులు తమను అధికారిక సిబ్బందిగా చూపించడానికి ప్రతిరోజూ రాత్రి రెఫ్లెక్టివ్ జాకెట్లు ధరించి వచ్చేవారు. వీరి ఉద్దేశం రాత్రి వేళల్లో ఎవరికీ అనుమానం రాకుండా పనులు చేసుకోవడం. పక్కా స్కెచ్‌తో వీరు మరింత విశ్వసనీయంగా కనిపించడానికి సంబంధిత పనులు చేస్తున్నట్లు ప్రజల ముందు ప్రవర్తించారు. గ్యాంగ్ సభ్యులు రాత్రివేళల్లో బీఎస్ఎన్ఎల్ కేబుల్స్‌ను కట్ చేసి తీసుకెళ్లడం మొదలుపెట్టారు. ఈ కేబుల్స్ లో ముఖ్యమైన కాపర్ వంటివి దొంగిలించారు. ఇలా 10 లక్షల రూపాయల విలువైన కాపర్ వైర్లు కొట్టేశారు.అయితే, ఈ గ్యాంగ్ అనుకోని విధంగా వారి పథకం విఫలమైంది. అయితే వీరు చేస్తున్న పనిని సీసీ కెమెరా దృశ్యాలు పట్టించాయి. హైదరాబాద్ బోయిన్‌పల్లి పోలీసులు వీరి అనుమానాస్పద దృశ్యాలను గమనించారు. అనుమానం కలిగిన పోలీసులు వారికి అనుమానం రాకుండానే గ్యాంగ్ సభ్యులను పట్టుకున్నారు. తీరా విచారణ చేసినప్పుడు, ఈ గ్యాంగ్ సభ్యులు తమ కార్మికుల వేషాలతో అసలు నిజాన్ని పోలీసుల ముందు ఒప్పుకున్నారు.

## ఉద్యోగుల జేఏసీ 100 కోట్ల విరాళం

**హైదరాబాద్ :** భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలో వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్నాయి. వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా మున్నేరు వారు ఉపొంగి, ఖమ్మం నగరం దిగ్బంధంలో చిక్కుకుంది. దీంతో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకొస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగుల సైతం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ప్రభుత్వానికి ప్రభుత్వ ఉద్యోగులు సైతం అండగా నిలుస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని విభాగాల ప్రభుత్వ ఉద్యోగులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని ఆయన గుర్తు చేశారు. ప్రకృతి విపత్తు కారణంగా భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చిందన్నారు. ఈ ఘటన తమను తీవ్రంగా కలిచివేసిందన్న లచ్చిరెడ్డి, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది అతిపెద్ద విపత్తుగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ భావించిందన్నారు జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి.ఇలాంటి సమయంలో తమ వంతుగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక పరంగా చేయూతగా నిలవాలని భావించామన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలోని ఉద్యోగుల తరుపున ఒక రోజు వేతనం సుమారు రూ.100 కోట్లను ప్రభుత్వానికి ఇచ్చేందుకు స్వచ్ఛందంగా నిర్ణయం తీసుకున్నట్లు జేఏసీ ఛైర్మన్ లచ్చిరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందిస్తున్నామని తెలిపారు. వరద బాధితులకు అండగా నిలుస్తామన్నారు.తెలంగాణలోని అన్ని ప్రభుత్వ విభాగాలలోని ఉద్యోగుల తరపున సమిష్టి నిర్ణయం తీసుకున్నట్లు లచ్చిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఉద్యోగులుగా వరద విపత్తు సృష్టించిన ప్రాంతాలలో ప్రత్యక్షంగా సహాయక చర్యల్లో

# నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 03(ప్రజాజ్యోతి)**

ఆకేరు ప్రవాహం నీటి నియంత్రణ పై శాస్త్రీయంగా అంచనా వేసి నూతన వంతెనను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశం,

జిల్లాలో 28 సెంటిమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు...అయినా ప్రాణ నష్టం జరగడం బాధాకరమన్నారు,జిల్లాలో 4గురు చనిపోయారు.. అందులో ఇద్దరు ఈ జిల్లా వాసులు, మరో ఇద్దరు ఖమ్మం జిల్లా వాసులు మహబూబాబాద్ జిల్లాలో సుమారు 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది... 680 మందికి పునరావాసం కల్పించాం..సీతారామతండా లో వరద సమయంలో ప్రజలకు అండగా నిలబడ్డ ఎస్సై నగేష్ కి అభినందనలు... చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తాం...ఆకేరు వాగు వరద బారిన పడుతున్న 3 తండాలను సురక్షితమైన ప్రాంతానికు తరలించాలని కలెక్టర్ ను ఆదేశించారు.. పంట నష్టం జరిగిన ప్రతి ఎకరానికి పదివేల సాయం...జాతీయ విపత్తు గా ప్రకటించాలని ప్రధాని కి లేఖ రాశాం...జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి రాష్ట్రానికి రావాలని ప్రధానమంత్రి ని కోరుతున్నాం...వరదతో చేరిన బురదను తొలగించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి...దోమల నివారణ చర్యలు తీసుకోవాలి..నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక చర్యల కోసం ఇతర ప్రాంతాల నుంచి అధికారులను రప్పించుకోవాలి. కూలిపోయిన విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలి...వరద ప్రమాద ప్రాంతాలు, ప్రమాదానికి కారణాలు, వాటిని ఎదుర్కొన్న తీరుపై బ్లూబుక్ ను తయారు చేసుకోవాలి... వాటిని కలెక్టరేట్లలో ఉంచాలని హైడ్రా తరహా లో జిల్లా లో ఒక వ్యవస్థ ను కలెక్టర్లు ఏర్పాటు చేసుకోవాలి...చెరువులను ఆక్రమించుకోవడం క్షమించరాని నేరం...చెరువు ల ఆక్రమణలపైన రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతాం చెరువుల ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలి పెట్టం. చెరువుల ఆక్రమణకు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలి...చెరువులు, నాలాల ఆక్రమణల జాబితా సిద్ధం చేయాలి...అక్రమ నిర్మాణాల వల్లనే ఖమ్మంలో వరదలు వచ్చాయి... ఆక్రమణల తొలగింపునకు పక్కా ప్రణాళిక...స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు వరద బాధితులకు సాయం కోసం ముందుకు రావాలి,

ఎడతెరిపి లేని వర్షాలు వరద బీభత్సం తీవ్ర నష్టం మిగిల్చిందని ప్రధాని నరేంద్ర మోదీ ఈ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి అందించాలని తక్షణ సహాయము అందించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ భూములు కుంటలు చెరువులను యధేచ్ఛగా కబ్జా చేసిన భూ కబ్జాదారుల పై చర్యలు తీసుకుంటాం.జల ప్రలయంలో మృతి చెందిన ప్రతి ఒక్కరికీ 5 లక్షల రూపాయల పరిహారం అందిస్తాం...

పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగులో మృతి చెందిన తండ్రి కూతురు కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తాం.వరద ప్రవాహంలో సర్వం కోల్పోయిన మూడు తండాలకు చెందిన ప్రజలకు సురక్షిత ప్రాంతంలో ఒకే చోట కాలనీ రూపంలో ఇల్లు నిర్మిస్థాం.వరదల్లో మృతి చెందిన పశువులకు 50 వేల రూపాయలు...మేకలు... గొర్రెలకు నష్టపరిహారం అందిస్తాం...వరద ప్రవాహంలో 30 వేల ఎకరాలలో పంటల నష్టం జరిగిందని ప్రతి ఎకరాకు పదివేల రూపాయల పంట పరిహారం అందిస్తాం.ధ్వంసమైన రహదారులు ఇల్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందిస్తాం.హైదరాబాద్ లో హైడ్రా తరహా ప్రక్రియను మహబూబాబాద్ లో కూడా అమలు అమలు చేస్తామన్నారు,

వరద బాధితుల కోసం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు ఒక్కరోజు మూలవేతనాన్ని విరాళంగా ఇవ్వడం హర్షించదగ్గ విషయం మన్నారు,

మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థిని సాయి సింధు, తన కిట్టి బ్యాంక్ బ్యాలెన్స్ 3వెలు ముఖ్యమంత్రి సహాయనిధి, వరద బాధితుల సహాయార్థం అందజేశారు,

రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురి అయిన రైల్వే ప్రయాణీకులు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు, వరదలు కారణంగా నష్ట పోయిన వారి వివరాలు తెలుసుకుంటూ క్షేత్ర స్థాయిలో ఆదేశాలు జారీ చేస్తూ, నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి జిల్లా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ...విపత్తులు సంబవించినపుడు నష్ట నివారణ కోసం ప్రత్యేక అన్ని విభాగాలతో ప్రత్యేక కో..ఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లా లో జరిగిన ప్రాణ,పశు,ఆస్తి,పంట,రోడ్లు,చెరువులు నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లా లో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేనివి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, విప్ డాక్టర్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, సంబ%శీ%ధిత అధికారులు. పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై దాడి

**ఖమ్మం :** ఖమ్మంలో వరదల రాజకీయం హీటెక్కింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఖమ్మం మున్నేరు అతలాకుతలమవుతోంది. దీంతో ప్రభుత్వ అధికారులతోపాటు సీఎం రేవంత్ వరద బాధితులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నాయకులు బాధితులను పట్టించుకోక పోవడంపై సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. దీంతో మంగళవారం బీఆర్ఎస్ ముఖ్యనేతలు మున్నేరు వెళ్లడంతో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మున్నేరు వరద బాధితులను పరామర్శించేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల వాహనాలపై రాళ్లదాడి జరిగింది. హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్, నామా నాగేశ్వరరావును అడ్డుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు.. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. వారి కార్లపై కాంగ్రెస్ కార్యకర్తలు రాళ్లు విసిరారు. ఓ బీఆర్ఎస్ కార్యకర్త కాలు విరిగినట్లు తెలుస్తుండగా.. ఈ దాడిలో నామా నాగేశ్వర రావు కారు పూర్తిగా ధ్వంసమైంది.ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్..ఇది ఖమ్మం కాంగ్రెస్ గుండాల దాడి అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై దాడి చేయటం కాంగ్రెస్ అసహనానికి నిదర్శనమన్నారు.

## వరద సహాయక చర్యల్లో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విఫలం

### సహాయక చర్యలపై హరీశ్ రావు వ్యాఖ్యలు

**ఖమ్మం :** మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం ఖమ్మం జిల్లాలోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. వరదల్లో సర్వం కోల్పోయి బాధితులు కట్టు బట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో 30 మంది చనిపోతే ప్రభుత్వం 15 మందే చనిపోయారని చెబుతోందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతుల కుటుంబాలకు ఏదో తూతూ మంత్రంగా నష్టపరిహారం ప్రకటించారని, మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలకు ఇంత భారీ నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎన్ డిఆర్ఎఫ్ బలగాలను పంపలేదని హరీశ్ రావు ప్రశ్నించారు.వరద సహాయక చర్యల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. వర్షం తగ్గిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదన్నారు. వరద బాధితులు మంచి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.